


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 28 మే 2025 పేజీలు 8


# కేంద్ర పథకాలు క్షేత్రస్థాయికి చేరాలి

## - దిశ సమావేశంలో ఎంపి డి.కె. అరుణ



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయి వరకు అర్హులైన లబ్ధిదారులకు చేరాలి, కేంద్ర ప్రభుత్వం నిధులతో అమలు చేస్తున్న పథకాల పై విస్తృత అవగాహన కలిగించాలి అని మహబూబ్‌నగర్ ఎం.పి. డి.కె. అరుణ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో జిల్లా అభివృద్ధి, పర్యవేక్షణ కమిటీ(దిశ) ఎం.పి. డి.కె అరుణ అధ్యక్షతన నిర్వహించి జిల్లాలో కేంద్రం అమలు చేస్తున్న వివిధ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో వివిధ శాఖల అమలు చేస్తున్న అభివృద్ధి పనులు,పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు చెరే విధంగా అధికారులు సక్రమంగా అమలు చేయాలని దిశ చైర్ పర్సన్ డి కే.అరుణ అన్నారు. కేంద్రం ప్రభుత్వం నిధులతో రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులతో వివిధ పథకాలు ఎటువంటి లోపాలు లేకుండా నిరుపేదలకు, సన్న,చిన్న కారు రైతులకు ప్రయోజనం కలిగేలా పర్యవేక్షించి పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశం వ్యవసాయ శాఖ,వైద్య ఆరోగ్య శాఖ, మార్కెటింగ్, విద్యాశాఖ, విధ్య సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ,పౌర సరఫరాల శాఖ, పశు సంవర్ధక శాఖ,అటవీ శాఖ,విద్యుత్ శాఖ, మహిళా శిశు సంక్షేమం,గిరిజన అభివృద్ధి శాఖల ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలు సమావే శంలో సమీక్షించారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ద్వారా వ్యవసాయ యంత్రీకీకరణ పరికరాలు 50 శాతం సబ్సిడీ పై పంపిణీ చేయుటకు 252 యూనిట్ లకు 72 లక్షల 20 వేల రూ.లు నిధులు కేటాయించినట్లు జిల్లా వ్యవసాయ అదికారి వివరించారు. ఇందులో 13 రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇందులో జనరల్ కేటగిరికి 53, 65, 548, ఎస్.సి.11, 05, 852, ఎస్.టి.కి 6,48,700 రూ.లు కేటాయింపు చేశారని తెలిపారు. ఈ పథకం కింద రైతులను ఏ విధంగా ఎంపిక చేస్తారని ఎం.పి. అడిగారు. దరఖా స్తులు స్వీకరిస్తున్నట్లు వ్యవసాయ అధికారి వివరించారు. ఎం.పి.డి కె.అరుణ మాట్లాడుతూ పథకం పై అర్హులైన లబ్దిదారు లను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎటువంటి రాజకీయ జోక్యం, ఒత్తిడులు లేకుండా ఎంపిక చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో ఎంపిక కమిటీలు ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో పరిశీలన తర్వాత జిల్లా కమిటీకి ఎంపికకు పంపాలని ఆదేశించారు. సరఫరా చేయడం జరుగుతుంది. ఈ పథకం కింద అర్హులైన పేదలకు లబ్ధి కలగా లని అన్నారు. రాజకీయ జోక్యం లేకుండా ప్రభుత్వ మార్గదర్శ కాలకు అనుసరించి మండల కమిటీలను ఏర్పాటు చేసి దరఖాస్తులు పరిశీలన చేసి జిల్లా స్థాయి కమిటీకి ఎంపిక కు పంపాలని అన్నారు. మండలం వారీ జాబితా పంపించాలని అన్నారు. జాతీయ అయిల్ సీడ్ మిషన్ కార్యక్రమం కింద వంట నూనెల ఉత్పత్తికి 2025-26 నుండి వేరు శెనగ సాగుకు కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. వంట నూనెల దిగుమతులను తగ్గించి, విదేశీ మారక ద్రవ్యం ఆదా చేసి దేశీయంగా వంట నూనెల ఉత్పత్తికి ఈ కార్యక్రమం అమలు చేస్తుందని అన్నారు. జిల్లాలో 1250 ఎకరాల్లో 3 సంవత్సరాలు పాటు రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా వేరు శెనగ సాగు చేయటానికి రెండు సంస్థల్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎం.పి.డి.కె.అరుణ మాట్లాడుతూ జిల్లాలో వరి తర్వాత ఎక్కువగా పత్తి సాగు

2లో

# ధాన్యాన్ని తడిసిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్ ఆదర్శ సురభి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని వర్షానికి తడిసిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు మంగళవారం ఉదయం మండల పరిధిలోని ఏదుట్ల గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా వచ్చిన నైరుతి రుతుపవనాల వల్ల వర్షాలు రావడంతో కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసిపోకుండా టార్ఫలిన్ లు కప్పి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు తేమ శాతం సరిపోయిన వడ్లు త్వరగా తూకం చేసి లారీల్లో ఎక్కించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు లారీలు ఎక్కువగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని హమాలీల సంఖ్య పెంచి ధాన్యం త్వరగా తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులకు ఆదేశించారు మండలంలో ఇంకా వరి కోతలు జరుగుతున్నాయని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు మండల కేంద్రంలో ఉన్న ఆధునిక వ్యవసాయ గోదాములను సందర్శించారు గోదాంలో పడి ఉన్న పాత గన్ని బ్యాగులను తరలించి గోదాం కాళీ చేయించాలని పౌరసరఫరాల అధికారులకు తెలిపారు ధాన్యాన్ని త్వరగా తరలించడం ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టులతో మాట్లాడి జాప్యం లేకుండా చూడాలని సివిల్ సప్లై అధికారులకు ఆదేశించారు కలెక్టర్ వెంట సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్ తాసిల్దార్ పాండు నాయక్ తదితరులు ఉన్నారు.



### మద్దూరు గురుకుల పాఠశాల నిర్మాణ

# పనులు వెంటనే ప్రారంభించాలి

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (మద్దూరు) :** మద్దూరు మండల కేంద్రంలో రూ. 30 కోట్ల నిధులతో చేపట్టే సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. మంగళవారం మద్దూరు పర్యటనలో భాగంగా ఆమె మండల కేంద్రానికి సమీపంలో గురుకుల పాఠశాల, కళాశాల నిర్మాణానికి గుర్తించిన 3 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు.

మిగతా 2లో

# విత్తన దుకాణాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## - మోసపూరితంగా విత్తనాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో మంగళవారం విత్తనాలు,ఎరువులు,క్రిమిసంహారక మందుల షాప్, ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , అకస్మికంగా తనిఖీ చేశారు జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఫెర్టిలైజర్ షాపును తనిఖీ చేశారు. సందర్శించిన క్రమంలో దుకాణంలో అందుబాటులో ఉన్న విత్తనాలు, ఎరువులు, రైతులకు విక్రయిస్తున్న తీరును, రిజిస్టర్ నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ %ొ% రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం. మోసపూరితంగా విత్తనాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో విత్తనాల సరఫరా, నాణ్యతపై నియంత్రణ కోసమై విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు, నిల్వల వివరాలు, నాణ్యత ప్రమాణాలు, ధరల పట్టికలు పరిశీలించారు. కచ్చితంగా ఈ పాస్ ద్వారానే విక్రయించాలని, ఎం ఆర్ పి ధరకే ఎరువులను విక్రయించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మితే, కల్తీ ఎరువులను సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు, ఎరువుల షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా,

మిగతా 2లో

## ఎంపీ డీకే అరుణను కలిసిన బిజెపి మండల అధ్యక్షుడు



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ను బిజెపి మండల రూరల్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఉదండాపూర్ రామకృష్ణ మంగళవారం కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తనకు జడ్చర్ల బిజెపి మండల రూరల్ అధ్యక్షుడిగా అవశకం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. తన పై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటానన్ని అన్నారు. బిజెపి పార్టీని మండల స్థాయిలో ఇంకా బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు.కార్యక్రమంలో జడ్చర్ల రూరల్ నాయకులు బిజెపి జిల్లా నాయకులు నాగసాల శ్రీనివాస్ రెడ్డి, బాలవర్ధన్ గౌడ్, రమేష్ జి, వెంకట్ ముదిరాజు , శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

(మొదటిపేజీ తరువాయి)

డిఏపి, తదితర పురుగుల మందులు ఫర్టిలైజర్స్ స్టాకులను సీడ్స్ డీలర్స్ పక్కాగా మెయింటైన్ చేయాలని, లేనిపక్షంలో సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అన్నారు, వ్యవసాయ అధికారుల నిబంధనలను తూచా తప్పకుండా దుకాణదారులు అమలు చేయాలని, మండల గ్రామస్థాయిలలో ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీ లు నిరంతరం నిఘా, తనిఖీలు చేయడం జరుగుతుందని రైతులు ఎటువంటి సందేహాలకైనా స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ ఉన్నారు.

## పనులు వెంటనే ప్రారంభించాలి

(మొదటిపేజీ తరువాయి)



నిర్మాణ పనులు ఇంకా ఎందుకు ప్రారంభం కాలేదని అధికారులను ప్రశ్నించారు. స్పందించిన అధికారులు ముందుగా అనుకున్న ప్లాన్ కంటే కొంచెం మార్పు చేయడం జరిగిందని, ఆ స్థలంలో వెనక పైపు ఉన్న ఓ ప్రార్థన మందిరాన్ని ముందు వైపు నిర్మించడం జరుగుతుందని, అలాగే సాయిల్ (నేల) పరీక్ష చేయిస్తున్నామని, రెండు రోజులుగా వర్షం కురుస్తున్నందున పనులు ఇంకా ప్రారంభించలేదని నిర్మాణ పనులు పొందిన కంపెనీ నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. ఇసుక కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నా రవాణాలో కొంత జాప్యం జరుగుతోందని కంపెనీ నిర్వాకుడు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చాడు. స్పందించిన కలెక్టర్ స్థానిక తహసిల్దార్‌తో మాట్లాడి ఇసుక రవాణాకు ఆటంకం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మద్దూరు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్ళి అక్కడ కొనసాగుతున్న భూ భారతి దరఖాస్తుల వెరిఫికేషన్ ను పర్యవేక్షించారు.

## ఎంపీ డీకే అరుణకు శుభాకాంక్షలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) కన్సల్టేటివ్ కమిటీ తెలంగాణ స్టేట్ చైర్‌పర్స న్‌గా ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మను నియమించిన సందర్భంగా మంగళవారం మండల బీజేపీ నాయకులు మహబూబ్నగర్ లో అరుణమ్మను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమ శేఖర్ గౌడ్, మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు, నారాయణ, జయనంద్ రెడ్డి,కృష్ణయ్య, అశోక్ గౌడ్,భరత్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవతల ఆశీస్సులతోనే గ్రామాలు సుభిక్షం

### - బాకారం 33/11 కెవి సబ్ స్టేషన్ కై 2.24 కోట్లు మంజూరు పట్ల హర్షం

### - మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు





**లింగాల, మేజర్ న్యూస్:** గ్రామదేవతల ఆశీస్సులతోనే పల్లెలు సుభిక్షమని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు అన్నారు. తన స్వగ్రామం అవుసలికుంట బొడ్రాయి ప్రతిష్టించి మూడవ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనమెత్తి సాంప్రదాయపద్ధంగా బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించారు.ధూప,దీప, నైవిద్యాలతో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా సంతోషంగా ఉండాలని గ్రామంలో అంటురోగాలు ప్రబలకుండా కరువుకాటకాలకు చోటు లేకుండా చూడాలని గ్రామ దేవతలకు వేడుకున్నట్లు తెలిపారు. బాకారంలో నూతనంగా ఏర్పాటు కానున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ కు 2.24 కోట్ల తో మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బల్మూర్ మండలం గట్టు తుమ్మ పేట వద్ద జరిగిన కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బాకారం సబ్టేషన్ శంకుస్థాపన శిలా పలకాన్ని పలకాన్ని ఆవిష్కరించారని గుర్తు చేశారు. విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు కావడంతో చుట్టుప్రక్కల గ్రామాల రైతులకు ఎంత ఉపయోగ పడుతుందని అన్నారు. రాయవరం గ్రామంలో తీవ్ర సమస్యగా ఉన్న 83 సర్వేనెంబర్ పోరంబోకు భూమి వివాదం పరిష్కారానికి ప్రభుత్వ పరంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. నల్లమల్ల ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు. బాకారంలో 33 /11 కెవి సబ్ స్టేషన్ మంజూరు చేసిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## డిఏఓను కలిసిన సన్మానం చేసిన ఆర్టిఐ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** వనపర్తి డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అబ్రహం లింకన్ ని ఆర్టీఐ ఆక్టివిస్ట్ జిల్లా,మండల నాయకులు వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు. డిఏఓను శాలువాలతో ఘనంగా సత్కరించి పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ పల్లెపాగ విజయ్,ఆర్టిఐ ఆక్టివిస్ట్ జిల్లా అధ్యక్షులు రవికుమార్, మదనాపురం మండల అధ్యక్షులు కావలి అశోక్ కుమార్, మండల యువ నాయకులు షేక్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**మక్తల్ మేజర్ న్యూస్** : పట్టణ కేంద్రంలోని యాదవ నగర్ కాలనీలో వెలసిన శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం. దగ్గర మంగళవారం అమావాస్య సందర్భంగా నర్సిములు నాయుడు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు. మేస్త్రి జి శివకుమార్, ఈసరినాగప్ప,జి.కొండయ్య,మేకలి ఆంజనేయులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలు క్షేత్రస్థాయికి చేరాలి

(మొదటిపేజీ తరువాయి)

చేస్తారని, ప్రత్యామ్నాయ పంటల సాగు కింద భూ సారం పెరిగేందుకు డిమాండ్ ఉన్న వేరు శెనగ పంట ద్వారా పల్లి నూనె ఉత్పత్తికి ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు. వ్యవసాయ రంగంలో నూతన ధోరణులు ,సాగు యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు అవగాహన సదస్సులు ద్వారా అవగాహన కలిగించాలని వ్యవసాయ అధికారికి సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా సీజనల్ వ్యాధులు డెంగ్యూ,మలేరియా,మెదడు వాపు నియంత్రణకు దోమలు పెరగకుండా పారిశుధ్యం,నీరు నిలువ లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాకాలం లో తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ జిల్లాలో ఈ నెలాఖరు వరకు వర్షా కాలం లో వచ్చే వ్యాధుల నియంత్రణకు పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో బాగంగా చెత్త తొలగించడం,మురుగు నీరు నిల్వ లేకుండా డ్రైన్ లు,మంచి నీటి సోర్స్ వద్ద నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నివారణకు ముందుగానే గుర్తించి వైద్యచికిత్స అందించేందుకు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపుల పై విస్తృత ప్రచారం గావించి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి 15 రోజుల కొక సారి గ్రామమహిళా సంఘాల సమావేశంలో డి.అర్.డి.ఏ సమన్వయం తో మెడికల్ ఆఫీసర్,ఆశా, ఏ.ఎన్.ఎం.లు అవగాహన కలిగించి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించే తగు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా సి.సెక్షన్ తగ్గించేలా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .మధ్యాహ్న భోజన పథకం,సమగ్ర శిక్ష కార్యక్రమాలు సమీక్షించారు. జిల్లాలో యాసంగి ధాన్యం సేకరణ సమీక్షించారు. ధాన్యం సేకరణ సాఫీ గా నిర్వహించాలని,ధాన్యం సేకరణలో మహిళా సంఘాలకు వచ్చే కమిషన్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ కింద గుడ్లు,పాలు,మాంసం ఉత్పత్తి పెంచేందుకు50 శాతం సబ్సిడీ తో కోటి రూ.ల వరకు బ్యాంక్ రుణం మంజూరు చేస్తున్నట్లు పశు సంవర్ధక శాఖ అధికారి తెలిపారు. ఇందుకు 108 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 7 మందికి మాత్రమే మొదటి విడత రుణం మంజూరు చేసినట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో గొర్రెల పెంపకం జీవనాధారం కలిగిన వారికి 20 లక్షల మేర చిన్నయూనిట్‌గా తీసుకొని లబ్ధి చేకూరే విధంగా బ్యాంకర్‌లు రుణ సహాయం అందించాలని ఎం.పి.సూచించారు. వెటర్నరీ డాక్టర్ లకు మండల వారీగా టార్గెట్ నిర్దేశించి అమలు చేయాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారికి సూచించారు. అటవీ శాఖజింకల పార్క్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాజెక్ట్ రూపొందించి సి.ఎస్.అర్.నిధులతో అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పి.ఎం.సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన స్కీం ను బాగా విస్తృతం గా ప్రచారం గావించాలని అన్నారు. నివాస రంగంలో రూఫ్ టాప్ సోలార్ అమర్చాలని లక్ష్యంతో రూపొందించినట్లు తెలిపారు. ఈ పథకం సెంట్రల్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ 60 శాతం ఒక్క కిలో వాట్ 30 వేల రూ.లు 2 కిలో వాట్ల వరకు సోలార్ రూఫ్ టాప్ కు అమర్చేందుకు అందిస్తోందని అన్నారు.అదనపు ఒక్కో కిలో వాట్ కు 40 శాతం 18 వేల రూ.లు 3 కిలో వాట్ ల వరకు అందిస్తుందని తెలిపారు. ఈ పథకంపై గేటెడ్ కమ్యునిటీ లో సోలార్ రూఫ్ టాఫ్ అమర్చేందుకు బాగా అవగాహన కలిగించాలని,తద్వారా ఉచితంగా విద్యుత్ ఉత్పత్తి అయి విద్యుత్ పై ఆదా అవుతుందని అన్నారు. జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న వర్కింగ్ మహిళా హాస్టల్ లో అన్ని వసతులు కల్పించి ఎక్కువ సంఖ్య లో వర్కింగ్ మహిళలు చెర్ విధంగా చూడాలని అన్నారు. వారికి నామ మాత్ర రుసుము తో భద్రత కల్పించడం జరుగుతుందని అన్నారు. బ్యాంకర్ లు వివిధ ప్రభుత్వ శాఖలు ఎం.ఎస్.ఎం. ఈ,పి.ఎం.ఎఫ్.ఈ పథకాలకు రుణ సహాయం అందించాలని కోరారు. డబుల్ బెడ్ రూం పై సమీక్షిస్తూ డబుల్ బెడ్ రూం ఖాళీగా ఉన్న వాటి లో భూమి లేని నిరు పేదలకు కేటాయించాలని కోరారు. జిల్లాలో డి.ఎం.ఎఫ్ నిధుల ద్వారా ప్రధాన మంత్రి క్షేత్ర కళ్యాణ యోజన పథకం అమలు, వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా లో మామిడి పండ్లు ద్వారా వాల్యూ ఆధారిత ఉత్పత్తులు కు ఉద్యాన శాఖ, పరిశ్రమలశాఖలు ప్రణాలికలు రూపొందించాలని అన్నారు. మున్సిపాలిటీలలో అమృత్ తదితర పథకాల పై సమీక్షించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంధ్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, డి.అర్.డి. ఓ నర్సింహులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా కె.కృష్ణ, జిల్లా సహకార అధికారి శంకరా చారి, జిల్లా అటవీ అధికారి సత్య నారాయణ, గనుల శాఖ సహాయ సంచాలకులు సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
28 మే 2025

## ఘనంగా రుద్రారం కృష్ణయ్య గౌడ్ జన్మదిన వేడుకలు - పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ






**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రుద్రారం మాజీ సర్పంచ్, రైతుబంధు గ్రామ అధ్యక్షులు బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు కృష్ణయ్య గౌడ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయ ప్రాంగణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాడెమోని నరసింహులు,మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డిలు కృష్ణయ్య గౌడ్ చేత కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణయ్య గౌడ్ తన పుట్టినరోజు సందర్భంగా రుద్రారం పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్, మాజీ సర్పంచులు గోపాల్ గౌడ్, యాదయ్య, చెన్నయ్య, నాయకులు గండు చెన్నయ్య, సంజీవరెడ్డి, తహెర్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి - మండల వ్యవసాయ శాఖ అధికారి తనూజరాజ్



**చారకొండ, మేజర్ న్యూస్ :** ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి అని మండల వ్యవసాయశాఖ అధికారి తనూజ రాజ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లైతు పార్మర్ రిజిస్ట్రీ కోసం మోబైల్ యాప్ ద్వారా ఆన్లైన్ చేపట్టిన నమోదు కార్యక్రమాన్ని మండంలోని జూపల్లిలో మండల వ్యవసాయ శాఖఅధికారి తనూజరాజ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పార్మర్ రిజిస్ట్రీ కోసం రైతులు తమకు సంబంధించిన ఆధార్కార్డు. పట్టాదార్ పాసుపుస్తకం, ఆధార్ లింక్ ఉన్న మొబైలు సంబంధిత ఏఈవోల వద్దకు తీసుకొస్తే ఫార్మర్ రిజిస్ట్రీ చేస్తారని అన్నారు. ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈవో సుష్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడితో అధిక దిగుబడి,రైతులు పాటించాలి : శాస్త్రవేత్త పరిమళ కుమార్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పంట మార్పిడితో అధిక దిగుబడి వస్తుందనీ రైతులు ఈ పద్దతి పాటించాలని వ్యవసాయ శాస్త్ర వేత్తలు పరిమళ కుమార్,డాక్టర్ జే డి సరిత రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, (ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వ విద్యాలయం సమిష్టిగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యాక్రమం మంగళవారం నారాయణపేట మండలం పేరపళ్ళలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ పాలిటెక్నిక్ శాస్త్ర వేత్రలు డాక్తర్ ఎం.పరిమళ కుమార్ ,డాక్టర్ జె.డి. సరిత ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు సలహాలు, సూచన లు చేశారు.రైతులు విత్తన ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మేలైన విత్తన రకాల గురించి వివరించారు. పంట మార్పిడి ఏద్దాతిని అవలంబించడం ద్వారా నేల సారం పెరగడంతో పాటు ఆధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.రసాయనాల వినియోగాన్ని తగ్గించుకోవా లని సూచించారు. ప్రత్యా మ్నాయి . మార్గాలైన పచ్చి రొట్ట ఎరువులు, జీవన ఎరు వులు, జీవ. కీటక మరియు శిలీంద్ర నాశినిలను వాడాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఏ.ఒ. బాల దినకర్, ఏ ఈ ఓ లు ప్రకాశ్, అనిల్ కుమార్, అంజమ్మ రైతులు పాల్గొన్నారు.

## తీర్థయాత్రలకు వెళ్లే వారికి రైల్వే శాఖ రెండు విడతలకు ప్రత్యేక ప్యాకేజీ

- ఐఆర్సిటీసి జనరల్ మేనేజర్ డిఎస్జీపీ కిషోర్
- పుణ్యక్షేత్రాలు.. జ్యోతిర్లింగాలు కలుపుతూ రెండు ప్యాకేజీలను ఏర్పాటు చేసిన రైల్వే శాఖ.



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తీర్ధ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14 వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు %×=జుజ% టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ %ఙూ+ూ% కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబంధించిన వివరాలు వెల్లడించారు. ప్యాకేజీ 1: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర-%ాజ్గదీ+44): %ఈ యాత్రలో (కాశీ)వారణాసి / అయోధ్య / నైమిశారణ్య / ప్రయాగరాజ్ / శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14 వ తేదీన ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. . ఈ యాత్ర సికింద్రాబాద్ ,భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి ,విజయనగరం, పలాస, బరంపూర్, భువనేశ్వర్.మీదుగా.వెళ్తుంది. ప్యాకేజీ 2: (ఐదు జ్యోతిర్లింగ యాత్ర %- ాజ్గదీ+%43):లి ఉజ్జయిని (మహాకాళేశ్వర్ %-% ఓంకారేశ్వర్) %-% త్రయంబకేశ్వర్ - భీమశంకర్ %-% ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముధ?డ్ మరియు పూర్ణ మీదుగా వెళ్తుంది. సౌకర్యాలు: రైలు, బస్సు, హెూటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ఎస్కాట్ సేవలతో సందర్శనాస్థలాలు, (అదనపు ఖర్చులేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030712, 9281495845, 9281030749,9281030750 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు www.irctctourism.com వెబ్సైట్ ని సంప్రధించాలని తేలిపారు. డి.ఎస్.జి.పి కిషోర్ జాయింట్ జనరల్ మేనేజర్ ఐఆర్సిటిసి - టూరిజం.

## పేదలకు భోజనాలు ఏర్పాటు చేయడం అభినందనీయం : డిపో మేనేజర్ సుభాషిని



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పేదలకు భోజనాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని కల్వకుర్తి డిపో మేనేజర్ సుభాషిని అన్నారు. మంగళవారం కల్వకుర్తి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆర్యవైశ్య మహాసభ సంఘం ఆధ్వర్యంలో అమావాస్య బోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీసీ డిపో మేనేజర్ సుభాషిని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించ డంపై ఆర్యవైశ్యులను అభినందించారు, సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆమె కోరారు, ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ప్రధాన కార్యదర్శి సంబు ముత్యాలు, కోశాధికారి జూలూరి వీరష్, ఉపాధ్యక్షుడు దొంతు శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి లు కొండూరు కృష్ణయ్య, గార్లపాటి శ్రీనివాసులు, యువజన విభాగం అధ్యక్షుడు సంబు తరుణ్, కోశాధికారి గుండల రేవంత్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నితిన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు సంబురమణ, డిగాడిగేటర్ అసోసియేషన్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఉన్నారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి : కలెక్టరేట్ ఎఓ జయసుధకు వినతి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ హాస్టల్లో పనిచేస్తున్న పకుక్కింగ్ స్వీపింగ్ కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు గత ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్నా వాటిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ఎఓ జయసుధకు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారము రోజు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం మాట్లాడుతూ ఆరు నెలలుగా బిల్లులు పెండింగ్లో ఉండడం కారణంగా కార్మికులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగానే కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికుల కూడా ప్రతి నెల ఒకటో తారీకు రోజుని వేతనాలు అందివ్వాలని ఏఓ జయసుధ దృష్టికి తీసుకెళ్లారు . కార్మికుల ఖాతాలలో పిఎఫ్ రెగ్యులర్ గా జమ కావడం లేదని తెలిపారు. ఈఎస్ఐ కార్డ్స్ ఇప్పటివరకు జారీ చేయలేదన్నారు కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం 25వేల రూపాయలు చెల్లించాలని కోరారు. వినతి పత్రం స్వీకరించిన జయసుధ స్పందిస్తూ అదనపు కలెక్టర్ గంగ్వార్ దృష్టికి తీసుకెళ్తాని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణ మడివాల్ ఆర్ లక్ష్మమ్మ ,మహేశ్వరి, లక్ష్మి, రాజేశ్వరి ,రాము తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ఉమామహేశ్వరాలయంలో వైభవంగా అమావాస్య వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్** అమావాస్య పర్వదినం సందర్భంగా పట్టణ కేంద్రంలోని ఆజాద్ నగర్ లో వెలిసిన శ్రీ ఉమామహేశ్వరాలయం లో అమావాస్య వేడుకలు వైభవంగా జరిగాయి. మంగళవారం అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు మహేష్ స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజామున 4 గంటల నుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు .ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామి వారికి అభిషేకాలు చేయించి మొక్కలు చెల్లించుకున్నారు. అభిషేకం విశేష పూజలు అనంతరం స్వామివారికి విశేష అలంకరణ గావించారు .అలంకరణ అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు. తదుపరి మహా మంగళహారతి అనంతరం తంబలి లక్ష్మి శాంతి దంపతులు అన్నదాన కర్తలుగా వ్యవహరించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిన్న కృష్ణయ్య, బి.ఆంజనేయులు సూర్య ,పోలేపల్లి అనంత కుమార్, బి. శ్రీనివాసులు, జానమొల్ల పాపిరెడ్డి, నవీన్, పి.నాగరాజు, పెద్ద వెంకటయ్య, గుడిసె మహేష్, నవీన్, గుడిగండ్ల నర్సింహారెడ్డి, బి.ఆంజనేయులు ,నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిశిలా క్షేత్రంలో అమావాస్య పూజలు




**మల్దకల్ మెజర్ న్యూస్:** అపర తిరుపతిగా విలసిల్లుతు భక్తుల కోరికలు తీరుస్తున్న ఆది శిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు, వాల్మీకి పూజారులు మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో నిండిపోయింది. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఎంతో పురాతనమైన మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి క్షేత్రానికి వేలాదిమంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. అమావాస్య సందర్భంగా వచ్చిన భక్తులకు కాకతీయ టెక్నో స్కూల్ యాజమాన్యం ద్వారా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు అలాగే రాత్రి శివ శివాని టెక్నో స్కూల్ శాంతినగర్ వారిచే అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు రాత్రి 7 గంటలకు స్వామివారి రథోత్సవం సేవ మరియు పల్లకి సేవ ఉంటుందని తెలిపారు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మన్యంకొండ కురుమూర్తి దేవస్థానాల కన్నా ఎంతో చరిత్ర గల మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ద్వైత అద్వైత విశిష్టతవైత సిద్ధాంతాలకు నిలవైన ఈ క్షేత్రంలో భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తూ ఉన్నాడు.

# పేదకుటుంబాల సంక్షేమం కోసమే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

## - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి





**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** పేద కుటుంబాల సంక్షేమం కోసమే ప్రభుత్వము కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని దేవరకద్ర నియోజక వర్గం ఎమ్మెల్యే జి .మధుసూదన్ రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలో దమగ్నాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే జిఎంఆర్ కార్యాలయంలో చిన్నచింతకుంట కౌకుంట్ల మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అదేవిధంగా సీఎం సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకము నిరుపేదలకు అండగా నిలుస్తుందని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం తో పాటు రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చామని, సన్న వడ్లు పండించిన రైతులకు బోనస్ ఇచ్చామని ఆయన గుర్తు చేశారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి అని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ని ఆశీర్వదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజేషన్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి అప్పంపల్లి సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి చిన్నచింతకుంట కౌకుంట్ల మండల అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి తహసిల్దార్ కే ఎల్లన్న మండల కాంగ్రెస్ నాయకులు జి భాస్కర్ రెడ్డి ప్రదీప్ కుమార్ రెడ్డి జి అనిల్ రెడ్డి ఎద్దుల మధుసూదన్ రెడ్డి రఘుపతి రెడ్డి కృష్ణ కుమార్ రెడ్డి తెలుగు వెంకటేష్ శివన్న మాజీ సర్పంచ్ వెంకటేష్ దామోదర్ భరత్ కుమార్ రెడ్డి గూడూరు శేఖర్ సురేష్ గంజి బాలరాజ్ జాకీర్ ప్రతాప్ శ్యామ్ సన్ జయరాజ్ చాకలి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్స్ మరియు పెస్టిసైడ్ దుకాణాల్లో వ్యవసాయ మరియు పోలీస్ అధికారుల తనిఖీలు




**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని విత్తనాలు మరియు ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారులు మరియు పోలీస్ అధికారులు తనిఖీ నిర్వహించారు. వానాకాలం మొదలవుతున్నందున రైతులకి నాణ్యమైన విత్తనాలు అందించాలనే ఉద్దేశంతో నకిలీ విత్తనాలను అరికట్టాలని ఉద్దేశంతో విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు దుకాణా ల్లో వ్యవసాయ మరియు పోలీసు అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇట్టి తనిఖీలలో భాగంగా పట్టణంలోని ప్రజ్వల సీడ్స్,శ్రీ వాసవి సీడ్స్ ,మన గ్రోమోర్ సెంటర్, రైతు సేవ ట్రేడర్స్ కిసాన్ మిత్రా సెంటర్ మరియు శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్ దుకాణాలలో విత్తనాల లైసెన్సులు,రిజిస్టర్లు మరియు విత్తనాల నిల్వలు,వాటి రసీదులు వ్యవసాయ అధికారి కురుమయ్య, %బా×% బాలయ్య తనిఖీ చేశారు.నకిలీ విత్తనాలు, ఎరువులు, మరియు పురుగు మందులు అమ్మితే క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

# 50% సబ్సిడీపై రైతులకు జిలుగ విత్తనాలు పంపిణీ



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జీలుగ విత్తనాల విక్రయాన్ని సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డితో కలిసి డిఏఓ చక్రి నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలాల్లో భూసారాన్ని పెంచేందుకు ప్రభుత్వం సబ్సిడీతో జీలుగ సరఫరా చేస్తోందని క్వింటాల్లో జీలుగ విత్తనాల ధర బహిరంగ మార్కెట్లో క్వింటాలకు రూ. 14250 ఉండగా 50% సబ్సిడీతో రూ. 7125 లకు అందజేస్తుందన్నారు. ప్రస్తుతం 30 కేజీల జిలుగ విత్తనాల ధర సబ్సిడీతో రూ. 2137. 50 రైతులకు అందిస్తామన్నారు. జిలుగు విత్తనాలు కావాల్సిన రైతులు తమ పట్టదారు పాసు బుక్కు,ఆధార్ జిరాక్స్ కాపీలతో స్థానిక ప్రాథమిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారులను సంప్రదించాలన్నారు. రెండున్నర ఎకరాలకు ఒక 30 కేజీల బస్తా చొప్పున ఇవ్వనట్లు, సింగల్ విండో కార్యాలయంలో నగదు చెల్లించి జిలుగు విత్తనాలను తీసుకెళ్లాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఏవో రాజశేఖర్, సీఈఓ కిరణ్, సింగల్ విండో వైస్ చైర్మన్ కె విష్ణు, నాయకులు మధు, తిమ్మరాజు, పరుష, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వందేమాతరం కార్యకర్తలుగా పనిచేయుటకు దరఖాస్తు చేసుకోండి

**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** వందేమాతరం ఫౌండేషన్ భారత్ ఆర్ట్స్ లెర్నింగ్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో వచ్చే విద్యా సంవత్సరానికి వందేమాతరం కార్యకర్తలుగా పనిచేయుటకు దరఖాస్తులు కోరుతున్నట్లు వందేమాతరం ఫౌండేషన్ జోనల్ ఇన్చార్జి అమరచింత ఏం బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు అర్హత కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఇంటర్ ఆపై అర్హతలు కలిగిన వారు చదువుతున్న విద్యార్థులు ఉద్యోగులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని అని తెలిపారు పూర్తి వివరాలకు 63 00 949477, 9392 18 73 42, 81 79920 338, 9550 413713 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# నేడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి ఎమ్మెల్యే రాక

**మాగనూరు మేజర్ న్యూస్ :** మాగనూరు మండలంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి బుధవారం ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు మాగనూరు మండల తాసిల్దార్ సురేష్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మంగళవారం వేరు వేరుగా ఒక ప్రకటనలో తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఉదయము 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. కావున లబ్ధిదారులు సమయపాలన పాటించాలని, కోరారు.

# 83 సర్వేనెంబర్ భూ సమస్య పరిష్కారానికై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

## - రైతుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

## - రాయవరం గ్రామ రెవెన్యూ భూమి పట్ల స్పష్టత ఇవ్వాలని రైతుల డిమాండ్





**లింగాల,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాయవరం రెవెన్యూ శివారులోని 83 సర్వేనెంబర్ భూ సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డిఓ మాధవి ఆధ్వర్యంలో అధికారులు మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన చేసి రైతులు, గ్రామస్తుల నుండి వివరాలను సేకరించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అచ్చంపేట నియోజకవర్గంలోని మాచారం గ్రామంలో గిరి వికాస సోలార్ పంపుసెట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ లింగాల మండల పరిధిలోని 83 రెవెన్యూ సర్వే నెంబర్ కింద సాగులో ఉన్న క్యాంపు రాయవరం, రాయవరం రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేషీ నుంచి ఉత్తర్వులు అందుకున్న జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని అచ్చంపేట ఆర్డీవోకు ఆదేశించారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచనల మేరకు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు తో పాటు ఆయా గ్రామాలకు చెందిన రైతులు, కాంగ్రెస్ నాయకులు వెంట రాగా ఆర్డీవో మాధవి, తాసిల్దార్ పాండు నాయక్ , సర్వేయర్ రాంబాబు తదితరులు 83 రెవెన్యూ సర్వేనెంబర్ మోఖాపై ఉన్న రైతుల నుండి వివరాలు సేకరిస్తూ రికార్డులను, గ్రామ రెవెన్యూ నక్షను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 83 రెవెన్యూ సర్వేనెంబర్ లో గల 1398 ఎకరాల 10 గుంటల పోరంబోకు భూమిలో గత సుమారు 70 ఏళ్ల నుంచి మోఖా మీద ఉంటూ సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, తమ కుటుంబాలకు ఈ భూమే పెద్ద దిక్కు అని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఈ భూమి విషయంలో రెవెన్యూ , అటవీశాఖాల మధ్య సరిహద్దు అంశం తలెత్తడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నట్లు వాపోయారు. గతంలో అనేక పర్యాయాలు భూ సమస్య పరిష్కరించి తమకు న్యాయం చేయాలని అధికారులకు మొరపెట్టుకున్నట్లు వెల్లడించారు. రాయవరం రెవెన్యూ శివారు లో 211 సర్వేనెంబర్లలో 3170 ఎకరాల పైతాలుకు రెవెన్యూ భూమి ఎన్నో ఏళ్లుగా అధికారికంగా నమోదై ఉందని అందులోనే 83 సర్వే నెంబర్ భూమి ఉందన్నారు.రాయవరం గ్రామ రెవెన్యూ భూమి పట్ల స్పష్టత ఇస్తూ రైతులకు న్యాయం చేయాలని అధికారుల దృష్టికి తీసుకొని వచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సుదీర్ఘ కాలం పాటు నలుగుతున్న ఈ భూ వివాదం పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని రావడంతో ఇన్నేళ్ల తమ నెరవేరబోతుందని ఆశాభావాన్ని రైతులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మల్లయ్య, నాయకులు యాదయ్య, నాగరాజు, రుక్నయ్య, కృష్ణయ్య, సలేశ్వరం, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా శ్రీరంగాపూర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని కామన్ కమ్యూనిటీ హాల్ నందు మంగళవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి మరియు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ అధ్యక్షతన శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు నూతన శ్రీరంగాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెండొవసారి ఏకగ్రీవంగా కుమ్మరి గోవింద్ మరియు ఉపాధక్షులుగా రామరాజు , పట్టణ ప్రధాన కార్యదర్శి గా పుల్లగూరి శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. వీరిని శ్రీరంగాపూర్ గ్రామ మరియు మండల కాంగ్రెస్ నాయకుల ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకొని శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. నూతన శ్రీ రంగాపూర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ సభ్యులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి మరియు శ్రీ రంగాపూర్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్,శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాములు యాదవ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు, మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు విష్ణు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచంద్రయ్య, శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షులు మదిలేటి టీపీసీసీ వనపర్తి జిల్లా మీడియా కన్వీనర్ పురుషోత్తం యాదవ్, మండల రైతు కమిటీ అధ్యక్షులు పసుల రాముడు,శ్రీ రంగాపూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ రమేష్, మరియు కాంగ్రెస్ నాయకులు, టైలర్ అంజి, గంగయ్య, మహేష్ కుమార్ గౌడ్ , కుమ్మరి తిరుపతయ్య, బి రమేష్, రవి, కుమ్మరి సురేష్, శీను, తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో గాను మిడ్జిల్ లో హాకా రైతు సేవ కేంద్రం



మిడ్జిల్ అగ్రికల్చర్ ఆఫీసర్ సిద్ధార్థ




**మిడ్జిల్ మేజర్ న్యూస్:** మిడ్జిల్ మండల పరిధిలోని రైతులకు విత్తనాలు 2025 వానాకాలానికి గాను హాకా రైతు సేవ కేంద్రం మిడ్జిల్ లో ప్రారంభించడం జరిగింది. నేటి నుండి అందుబాటులో ఉంటాయని, తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ (ప్రభుత్వ రంగ సంస్థ) రైతులకు కావలసిన వరి, కంది, పల్లి ,మినుములు, పెసరులు విత్తనాలను మిడ్జిల్ నూతనంగా ప్రారంభంమైన హాకా రైతు సేవ కేంద్రం మరియు సొసైటీ లో ఉంచడం జరిగింది. కావున రైతులందరూ నాణ్యమైన వరి విత్తనాలను తీసుకోగలరని, రైతు సోదరులు పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్,తీసుకువచ్చి విత్తనాలు తీసుకోగలరు. మీకు ఎటువంటి సందేహాలు ఉన్నాయెడల ఈ నెంబర్ కి సంప్రదించగలరని ఫోన్ : 8639967809. మండల వ్యవసాయ అధికారి సిద్దార్థ మరియు మిడ్జిల్ క్లస్టర్ ఎ.ఇ.ఓ భగత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వన మహోత్సవానికి సన్నద్ధం కావాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జూన్ మొదటి, లేదా రెండవ వారం లో చేపట్టే వన మహోత్సవం కార్యక్రమానికి అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వన మహోత్సవం కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు.జిల్లాలో వివిధ శాఖల ద్వారా 58 లక్షల మొక్కలు లక్ష్యంగా నిర్ణయించి మొక్కలు నాటాలని నిర్ణయించినట్లు తెలిపారు.ప్రజా ప్రతినిధులు ,ప్రజలను భాగస్వామ్యం చేయాలని,మండలం లోఅవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఆయా శాఖలు మొక్కలు నాటేందుకు సైట్ లు ఎంపిక చేసి టి.జి.ఎఫ్.ఎం.ఎస్.సైట్ లో అప్లోడ్ చేయాలని అన్నారు మొక్కల పంపిణీ కోసం నర్సరీలలో సరిపడా మొక్కలు అందుబాటులో ఉంచాలని, పంపిణీ చేసే ప్రతి మొక్కను నాటి కాపాడుకునేలా చూడాలన్నారు. పూర్తి స్థాయి లక్షయానికి అనుగుణంగా జిల్లాలో మొక్కల పెంపకం జరగాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,డి.ఎఫ్. ఓ సత్య నారాయణ,డి.అర్.డి. ఓ నర్సింహులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి కొండకు పోటెత్తిన భక్తజనం

### గోవింద నామస్మరణతో మారుమ్రోగిన కురుమతి గిరులు



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్ :** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తులు పోటెత్తారు మంగళవారం అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కాలినడకన స్వామివారి కొండకు భారీగా తరలివచ్చారు. సందర్భంగా పల్లె జనులు శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకునేందుకు తరలివచ్చారు.జాతర మైదానం తో పాటు ప్రధాన మెట్లపై బారులు తీరి క్యూ లైన్ లలో నిలుచుని స్వామివారిని దర్శించుకున్నారు.భక్తుల గోవింద నామస్మరణతో కురుమతి గిరులు పులకరించాయి.

## ఘనంగా నెహ్రూ వర్ధంతి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత దేశ మొదటి ప్రధాన మంత్రి భారత రత్న పండిట్ జహవర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు, దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాండురంగారెడ్డి, దామోదర్ గౌడ్, చిత్తారి శ్రీను, ఆంజనేయులు, జమ్మల శ్రీకాంత్, శేఖర్, సైదులు యాదవ్, రామకృష్ణ, శ్రీధర్, జంగయ్య గౌడ్, పడకంటి వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## రాణి అహల్యాబాయి హెూల్కర్ జీవిత చరిత్ర ను ప్రజల్లోకి తీసుకెళ్దాం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాణి అహల్యాబాయి హెూల్కర్ జీవిత చరిత్ర ను ప్రజల్లోకి తీసుకెళ్దామని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గ ప్రసాద్ తెలిపారు. శ్రీ అహల్యా బాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగ రాణి అహల్యాబాయి హెూల్కర్ చిత్రపటంతో పాటు వారి జీవిత చరిత్ర పుస్తకాలను అహల్య బాయి శత జయంతి ఉత్సవాల కమిటీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి సౌజన్యంతో మంగళవారం కల్వకుర్తి పట్టణంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గప్రసాద్, బిజెపి యువ మోర్చా జిల్లా కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి కి అందజేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాణి అహల్య బాయి 300వ జయంతి ఘనంగా నిర్వహించుకోవాలన్నారు, ఆమె చరిత్రను ప్రజలకు తెలియజేసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు, భారతీయ హైందవ సంస్కృతిక చిహ్నాలపై మొగులుల పాలన లో విధ్వంసం సృష్టించారు. హిందూ దేవాలయలను కాశి, సోమనాథ్, మధుర అనేక హిందూ దేవాలయాలను మొగులులు కూల్చిన వాటిని దేవాలయల కట్టడాల నిర్మాణమే తన జీవిత ధ్యేయంగా పెట్టుకున్న గొప్ప రాణి అహల్య బాయి హెూల్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లక్ష్మి నరసింహ, సాయి, కిషోర్ తదితరులు ఉన్నారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు : షి టీమ్ పోలీసులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం షీ టీమ్ పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య లు మాట్లాడుతూ... కళాశాలలో, తమ ఊర్లలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని, చాలా మంది విద్యార్థులు చదువు మధ్యలో ఆపేయడం జరుగుతుంది. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యానాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తే ఊరుకోం

### - సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాల అవ లంబిస్తే చూస్తూ ఊరుకోబోమని సిపి అనేఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్చరించారు. గతంలో ప్రజా వ్యతిరేక విధానాలు ఆవలంబించిన బి ఆర్ ఎస్ పార్టీకి ప్రజలకు బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. మంగళవారం మండల పరిధిలోని గట్టు రాయిపాకుల లో సిపిఐ మహాసభ జరగగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను బేషరతుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజల మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రస్తుత వ్యవసాయ కాలంలో రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ నుంచి కచ్చితంగా సిపిఐ పార్టీ నుంచి ఓడిన గెలిచిన అభ్యర్థిని పోటీలో నిలబెడతామని అన్నారు. మండలంలోని పెద్దపల్లి, గౌరెడ్డిపల్లి, గట్టు రాయిపాకుల గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేయిస్తామన్నారు. పేదలకు అన్యాయం జరిగితే తప్పనిసరి సీపీఐ పార్టీగా వ్యతిరేకిస్తామని, ప్రజా సమస్యల పోరాటమే మాలక్ష్యం అని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, మండల సిపిఐ కార్యదర్శి రవీందర్, గ్రామ శాఖ కార్యదర్శి గొడుగు విష్ణు, సహాయ కార్యదర్శి షర్ఫుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా ఎర్రజెండా




### - ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల్ నరసింహ

**చారకొండ :మేజర్ న్యూస్ :** ప్రజలకు అండగా ఎర్రజెండా ఉంటుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల్ నరసింహ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో చారకొండ, వంగూరు ఉమ్మడి మండలాల సిపిఐ మూడవ మహాసభను సిపిఐ మండల కార్యదర్శి ఏసొరపు అశోక్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభ సూచికగా సిపిఐ ఎర్రజెండాను ఆ పార్టీ నాయకులు ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల్ నరసింహ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మిక హక్కులను కాలరాస్తూ నియంతృత్వ పాలన సాగిస్తున్నారని అన్నారు. నిత్యవసర ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపి పేద ప్రజలను విరుస్తుందని అన్నారు. భారతదేశ పౌరులైన మావోయిస్టులను మట్టు పెట్టేందుకు ఆపరేషన్ కాగారు పేరుతో బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని అన్నారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ఆపరేషన్ కాగారును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలతోపాటు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలుకై సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు వార్ల వెంకటయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు నూనె వెంకటేష్, గోపాల్, మల్లేష్, తిరుపతమ్మ, పరుశురాం, మొగిళ్ళ శ్రీను, మద్ది నారాయణరెడ్డి, నరసింహ, జంగయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత క్లస్టర్ సందర్శించిన మక్తల్ మార్కెట్ కమిటీ చైర్మన్



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత చేనేత హ్యాండ్లూమ్ కంపెనీ క్లస్టర్ ను మంగళవారం మక్తల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌవినోల రాధా సందర్శించారు. చేనేత ఉత్పత్తుల కంపెనీలో కార్మికులు మగ్గాలపై తయారు చేస్తున్న పట్టు వస్త్రాలను ఈమె పరిశీలించారు. ఈ సందర్భంగా రాధా మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచిన చేనేత క్లస్టర్ లో చేతి మొగ్గాల ద్వారా నేస్తున్న చీరలు, పట్టు వస్త్రాలు, క్లస్టర్ ఆవరణలో ఉన్న కుట్టు మిషన్లను ఆమె పరిశీలిం%ఎష్ట్రఅ% అమరచింతలో పట్టు వస్త్రాలను అద్భుతంగా తయారు చేస్తున్నారని కొనియాడారు. హ్యాండ్లూమ్ కంపెనీ సీఈఓ ఎం. చంద్రశేఖర్ ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా కంపెనీ అభివృద్ధి, నేత కార్మికుల పనితీరు, ప్రభుత్వ సహకారం తదితర వాటి గురించి చైర్మన్ కు వివరించారు అమచింత చేనేత హ్యాండ్లూమ్ కంపెనీ అద్భుతంగా ఉందని ఈ మార్కెట్ ద్వారా భారత దేశంలోనే కాకుండా విదేశాల్లో సైతం ఇక్కడ చీరలు మార్కెటింగ్ చేస్తుండడం మంచి పరిణామం అని జి. రాధా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు నాయకులు గవినోల లక్ష్మారెడ్డి, కేశం శీలన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## రేవల్లి పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్ పై పిర్యాదు



**రేవల్లి మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలపై, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏర్పాటు చేసిన సమావేశం లొ అసభ్యకరంగా అనుచిత వాక్యాలు చేశారని, ఆ వాక్యాలను తీవ్రంగా కండిస్తూ, కేటీఆర్ పై మండల కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక రేవల్లి పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి కేటీఆర్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని అతనిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిర్యాదు చేశారు.

## మూడేళ్ల బాలిక పై మైనర్ బాలుడి అఘాయిత్యం

### - బాలుడినీ రిమాండ్‌కు తరలించిన పోలీసులు

**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** సభ్య సమాజం తలదించుకునేలా మూడేళ్ల బాలిక పై 16 ఏళ్ల మైనర్ బాలుడు అఘాయిత్యానికి పాల్పడిన సంఘటన జడ్చర్ల పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. జడ్చర్ల పట్టణానికి చెందిన ఓ కాలనీలో నివాసం ఉండే మూడేళ్ల చిన్నారి సోమవారం సాయంత్రం ఇంటి పక్కనే ఉన్న చుట్టాల ఇంటిలో ఆడుకుంటూ టీవీ చూస్తుంది. ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలుడు బాలిక పై అత్యాచారం యత్నం చేశాడని సమాచారం. కూలి పనికి వెళ్ళిన బాలిక తల్లిదండ్రులు రాత్రి ఇంటికి వచ్చి చూడగా చిన్నారి అస్వస్థతతో ఉండడం గమనించి చూడగా రక్త స్రావం ఉండడాన్ని గమనించి ఏం జరిగిందని తెలుసుకొని పోలీసులను ఆశ్రయించారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బాలుడిని అదుపులోకి తీసుకుని చిన్నారిని ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. మంగళవారం మైనర్ బాలుడిని రిమాండ్‌కు తరలించి బాధితురాలిని జిల్లా కేంద్రంలోని బాల సదన్ కు పంపినట్లు విశ్వసనీయ సమాచారం.

## మహిళ అదృశ్యం కేసు నమోదు



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మహిళ అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని కామారం గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం కామారం గ్రామానికి చెందిన బంటు చెన్నయ్య కూతురు స్వప్న(21)ని గత 5సంవత్సరాల క్రితం మహబూబ్ నగర్ అర్బన్ మండలం బోయపల్లి గ్రామానికి చెందిన ధర్పల్లి కొండయ్యకు ఇచ్చి వివాహం జరిపినారు.స్వప్నకు ఇద్దరు సంతానం గలరు.ఈనెల 18వ,తేదీన కుటుంబ విషయమై భార్యాభర్తలకు గొడవ జరగగా స్వప్న ఎవరికి చెప్పకుండా ఇంటిలో నుంచి వెళ్ళిపోయింది,తెలిసినవారు కొండయ్యకు స్వప్న హైదరాబాదులో ఉందని చెప్పగా ఈనెల 22వ,తేదీన హైదారాబాద్ నుండి స్వప్నను తీసుకొని కొండయ్య నవాబుపేట్ కు వచ్చారు.స్వప్న తన అమ్మగారి ఊరు కామారానికి వెళుతున్నానని గుర్తు తెలియని వ్యక్తి వాహనం ఎక్కి వెళ్లిందని,కానీ అక్కడికి వెళ్లలేదని,తెలిసిన బంధువులను అడిగిన ఆచూకీ లభించనందున భర్త కొండయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని,దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## గురుకులంలో ఖాళీగా ఉన్నా ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### - జిల్లా సమన్వయ అధికారిణి

**మదనాపురం మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలోని మూడు బాలికలు, రెండు బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా సమన్వయ అధికారిని ప్రకటనలో తెలిపారు. మదనాపురం మండల కేంద్రంలో వారు విలేఖరులతో మాట్లాడారు. సంబంధిత సబ్జెక్టులలో పీజీ,బీఈడీ పూర్తి చేసి ఆసక్తి అనుభవం కలిగిన అభ్యర్థులే అర్హులని పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మదనాపురంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో నిర్వహించే డెమోకు దరఖాస్తు చేసుకున్న వారు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. బాలికల కళాశాలలో ఇంగ్లీష్,మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ సబ్జెక్టులు పాఠశాలలో అయితే తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ ఫిజిక్స్‌లలో మహిళా అభ్యర్థులతో తాత్కాలిక పద్ధతిన పోస్టులను భర్తీ చేయనున్నామన్నారు. అదేవిధంగా బాలుర కళాశాలలో మ్యాథ్స్, ఫిజిక్స్, జువాలజీ సబ్జెక్టులు పాఠశాలలో అయితే ఫిజిక్స్, సైన్స్, బయోసైన్స్, సోషల్,పిఈటి సబ్జెక్టులలో పురుష అభ్యర్థులతో తాత్కాలిక పద్ధతిన భర్తీ చేయనున్నామని సూచించారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం సిపిఎం.

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశనాయక్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను ఆవలంబిస్తుందని వాటిని వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసి ఎర్రజెండా పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్ పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో మంగళవారం రాజకీయ శిక్షణ తరగతులు అచ్చంపేట, ఉప్పునుంతల, పదర, అమ్రాబాద్, ముఖ్య కార్యకర్తలకు ఈ కార్యక్రమం బి.రాములు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశనాయక్ మాట్లాడుతూ ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాసే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందని దానికి వ్యతిరేకంగా ప్రజలు తిప్పి కొట్టాలని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో నూతన వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని వారు అన్నారు. లేబర్ చట్టాలను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని, కార్మికులు వాటిని తిప్పికొట్టాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ప్రతి ఏటా రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులని మోసం చేశారని వారు గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే హమాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లమల్ల ప్రాంతంలో పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగ యువతీ, యువకులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లమల్ల ప్రాంతంలో పాలిటెక్నిక్ కళాశాలను మరియు డిగ్రీ మహిళా కళాశాలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంద్రమ్మ గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి ఆ గ్రామంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇల్లు మంజూరు చేస్తున్నారని వారు గుర్తు చేశారు. అసలైన ఇందిరమ్మ అభ్యర్థికి మంజూరు చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఈ హామీ సరిగా అమలు కావడం లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేటికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని రైతు భరోసా పథకం ఎకరానికి 15000 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్క విడత కూడా అమలు కాలేదని వారు అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా పేద మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నేలకు 2500 భృతి ఇస్తామని చెప్పి నీటికి ఇవ్వలేదని వారు విమర్శించారు. ఆత్మీయ భరోసా ధార భూమి లేని పేదలకు 12,000 రూపాయలు ఇస్తామని చెప్పి దాని మూసే ఎత్తడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి వి.సైదులు. ఉప్పునుంతల మండల కార్యదర్శి నాగరాజు, పదర మండల కార్యదర్శి సయ్యద్, ఎస్ఎఫ్ఐ నాయకులు జి. పర్వతాలు, ఎస్.వెంకటయ్య, అయిద్వా మహిళా సంఘం జిల్లా నాయకురాలు నిర్మల, సైదమ్మ, రజిత,పెంటమ్మ, జంగమ్మ, గోదాం కార్యదర్శి రేణయ్య వెంకటయ్య, గోపాల్, బక్కయ్య, సీనియర్ నాయకులు బి.రాములు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం చేయాలి : జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్ మేనేజర్ న్యూస్ :** పోలీస్టేషన్ లో నమోదైన కేసులు దర్యాప్తును వేగవంతం చేసి ప్రజలకు సత్వర నయం చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.మంగళవారం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలోని జూరాల జెన్కో అతిథిగృహ సమావేశ భవనంలో జిల్లాలోని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించి ఆయా పోలీ స్టేషన్లలో నమోదు అయిన గ్రేవ్ కేసులను పరిశీలించారు, ఆయా కేసులలో విచారణలో అదికారులు సేకరిస్తున్న ఆధారాలను పరిశీలించారు. యక్సిడెంట్ కేసులలో పోలీస్‌అదికారులు ఏలాంటి విచారణ కొనసాగిస్తున్నారో పరిశీలించి పోలీస్టేషన్లలో మిస్సింగ్ కేసులు,ప్రాపర్టీ కేసుల ఇన్వెస్టిగేషన్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్టేషన్లలో ఉన్న వర్టికల్స్ పనితీరు సక్రమంగా ఉండాలని వాటిని ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. అదేవిధంగా పోలీస్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ప్రతి ఒక్క ఫిర్యాదును స్వీకరించిన వెంటనే సమస్య పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. పోలీసు అవగాహన కార్యక్రమాలు గ్రామ గ్రామాన నిర్వహిస్తూ ప్రజలతో మంచి సత్సంబంధాలను ఏర్పరుచుకోవాలని, సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో పనిచేసే ప్రతి ఒక్క అధికారి నీతినిజాయితీతో విధులను నిర్వర్తించాలని, ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా విధినిర్వహణలో తనదైన పనితనాన్ని చూపించాలన్నారు. కేసుల నమోదులో నేరస్తులను త్వరగా అరెస్టు చేసి రిమాండ్కు పంపాలని సూచించారు. పోలీస్టేషన్ల నందు ప్రతిరోజు సిబ్బంది క్రమశిక్షణ మరియు సమయపాలన ను కలిగి ఉండేలా, ప్రతిరోజు రోల్ కాల్ ను నిర్వహించి పర్యవేక్షించాలన్నారు. పట్టణాల నందు బీట్ సిస్టం మరింత పట్టిష్టంగా నిర్వహిస్తూ ఎలాంటి దొంగతనాలు జరగకుండా గస్తీ నిర్వహించాలని సూచించారు. పోలీ స్టేషన్లో గ్రామాలకు కేటాయించిన విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. బ్లూ కోర్ట్, డైల్ 100, కోర్టు డ్యూటీ ఆఫీసర్ విధులను ప్రతిరోజు ప్రతివారం పర్యవేక్షిస్తూ క్రమబద్ధీకరించాలని సూచించారు. హైవేల నందు భారీ వాహనాలు పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేశారా పర్యవేక్షించాలన్నారు. డాబాలలో ఎలాంటి మద్యం సేవించడం మద్యం అమ్మకాలు జరగకుండా ప్రతిరోజు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రానున్న రోజుల్లో మైనర్లు వాహనాలు నడపకుండా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఒకవేళ నడిపిన ఎడల వారి తల్లిదండ్రులతో కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. పట్టణాలలో గ్రామాలలో ఓపెన్ డ్రింకింగ్ నిర్వహించకుండా సాయంత్రం నుండి రాత్రి సమయాలలో తనిఖీలు నిర్వహిస్తూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వాహన తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ నెలలో జిల్లావ్యాప్తంగా నమోదైన కేసుల వివరాలు మరియు పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిని తెలుసుకొని పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, కొత్తకోట సిఐ, రాంబాబు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, వనపర్తి జిల్లాలోని ఎస్సైలు, డీసీఆర్ బి, ఐ టి కోర్ సిబ్బంది, పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ అవార్డు గ్రహీత జెట్టి ధర్మరాజు సన్మానం



**నాగర్ కర్నూల్ ,మేజర్ న్యూస్:** బహుజన మేధావి పూలే,అంబేద్కర్ ఆశయ సాధకుడు ఆపద అన్నా అంటే నేనున్నానని ముందుకు వచ్చి ధైర్యానిచ్చే బహుజన జ్ఞానఖడ్గం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాతీయ అధ్యక్షుడు జెట్టి ధర్మరాజుకు ఆదివారము రంగారెడ్డి జిల్లా ఆమనగల్లో కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ మాజీ అధికార ప్రతినిధి ఎంపీ ఫోరమ్స్ రాష్ట్ర అధ్యక్షుడు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి జెట్టి ధర్మరాజు చేసిన సేవలను గుర్తించి జై భీమ్ అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తలో కవులు కళాకారులు ఉద్యోగులు ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో బహుజన పోరు పతాకానికి ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టపాగ మహేందర్ నాథ్ తర్వాత అంతటి ప్రజాదారణ పొందిన ఏకైక వ్యక్తి ధర్మరాజు అని అలాంటి వ్యక్తికి జై భీమ్ అవార్డు రావడం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా జెట్టి ధర్మరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాలపై అక్రమాలపై దాడులపై ముందుండి ఎదుర్కొన్న వ్యక్తి జట్టి ధర్మరాజు అని ఎవరికైనా ఆపద వస్తే నేనున్నానని మానవతావాది అంబేద్కర్ ఇజం మరో పక్క విప్లవాని బోధిస్తూ ప్రజలను చైతన్యపరిచి ఆయన చేసిన సేవలకు అందించిన ఆత్మగౌరవ అవార్డే ఈ జై భీమ్ అవ్వాడని వర్ణించారు. జై భీమ్ అవార్డు గ్రహీత జెట్టి ధర్మరాజు మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత సేవలందిస్తానని అన్నారు. జై భీమ్ అవార్డు రావడంతో నాపై మరింత బాధ్యత పెరిగినదని భవిష్యత్తులో మరింత సేవలు అందిస్తానని జై భీమ్ అవార్డు గ్రహీత జట్టి ధర్మరాజు అన్నారు.నాపై అభిమానంతో ఈరోజు సన్మానం చేసిన మిత్రులు శ్రేయోభిలాషులు కవులు కళాకారులు ప్రజా సంఘాల నాయకులు జర్నలిస్టులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మరి ముఖ్యంగా జై భీమ్ అవార్డు నా సేవలను గుర్తించి నాకు అవార్డు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ మాజీ అధికార ప్రతినిధి ఎంపీ ఫోరమ్లా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎంపీ మల్లు రవి కి,జై భీమ్ అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు ప్రజాసంఘాల నాయకులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలకేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో బుధవారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు ఇంచార్జీ తహశీల్దార్ పుష్పలత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి హజరై అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఆయన చేతుల మీదుగా అందజేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని ఇంచార్జీ తహశీల్దార్ కోరారు.

## భారీగా కురుస్తున్న వర్షానికి కూలిన ఇల్లు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఎడతెరిపి లేకుండా మూడు రోజులగా కురుస్తున్న వర్షానికి పేరపళ్ళ గ్రామంలో ఓ ఇల్లు ఒక్కసారిగా కుప్పకూలింది . మంగళ వారం తెల్లవారజా మున ఇంట్లో వారంతా ఆరు బయట వచ్చిన తర్వాత ఇల్లు కుప్పకూలి పడటంతో పెను ప్రమాదం తప్పింది . స్థానికుల సమాచారం మేరకు, వితంతువు అయినటువంటి మంగలి కళావతి వారి కుటుంబసభ్యులు చాలా ఏళ్లుగా పాత ఇంట్లో నివసిస్తున్నారు. రెండు గదులు ఉండగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ఇంటి పై కప్పు సౌడుమట్టితో ఉండటం వల్ల బాగా తడిసిపోయి తెల్లరుజామున నిద్రలేచి అందరు బయటకు వచ్చినా తర్వాత ఒక్కసారిగా శబ్దం చేస్తూ పడిపోయిందని అన్నారు . అనంతరం చుట్టుపక్కల వారు అందరూ వెళ్లి చూడగా ఇంటి పైభాగం కూలిపోయింది. తమకు ఈఇల్లే దిక్కు అని ఇంట్లో ఐదు మంది జీవిస్తున్నాము గింజలు సమాను మొత్తం దెబ్బతిని పోతుంది అని ఆవేధన వ్యక్తం చేస్తూ ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి తమను ఆదుకోవాలని మంగలి కళావతి కోరారు

## కంసాన్పల్లి గ్రామ రోడ్ గుంతలు పుడ్చండి




**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలం కంసాన్పల్లి గ్రామ జడ్పీ రోడ్డు వారం రోజుల నుండి గుంతలు పడి వాహనాలకు ప్రజలకు పోవడానికి నానా ఇబ్బందులు పడుతున్న పట్టించుకోలేని అధికారులు తక్షణమే ఇట్టి రోడ్డును బాగు చేసి వర్షాకాలంలో అనేకమంది ప్రజలు రహదారుల్లో గుంతలో పడే ప్రమాదం ఉంది కాబట్టి వీటి పనులు వెంటనే ప్రారంభించాలని గ్రామస్తులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు లేనియెడల కంసాన్పల్లి గ్రామవాసులు మరియు ధన్వాడ ప్రజలు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

## భూభారతి దరఖాస్తులు జూన్ 2 లోపు పరిష్కరించాలి : కలెక్టర్ ఆదర్శ సురభి



**గోపాలపేట మేజర్‌న్యూస్:** భూభారతి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న గోపాల్పేట మండలంలో వచ్చిన భూభారతి దరఖాస్తులు జూన్ 2 లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశించారు మంగళవారం గోపాల్పేట మండలం తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భూభారతిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు భూభారతిలో మొత్తం 573 దరఖాస్తు రాగా అందులో 246 దరఖాస్తులకు నోటీసులు జారీ చేసినట్లు తాసిల్దార్ పాండు తెలిపారు వీటిలో 175 సక్సెషన్ దరఖాస్తులు ఉండగా మిగిలినవి సాదా బైనామా దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ తాసిల్దార్ ఆర్డీవో స్థాయిలో పరిష్కరించవలసిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించి మిగిలిన వాటిని కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు దరఖాస్తులన్నీ పరిష్కరించి జూన్ 2 వ తేదీన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేసే విధంగా చూడాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిటి తిలక్ రెడ్డి ఆర్ ఐ పాండు సిబ్బంది తదితరులున్నారు.

## విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడం ఉపాధ్యాయులు బాధ్యత

**- సిబిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులందరికీ అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం**

**- ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ**




**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడం ఉపాధ్యాయుల బాధ్యత అని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో పదవ తరగతిలో 500 మార్కులకు పైగా వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు, అప్ప శివ జ్యువెలర్స్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రతిభ అవార్డులకార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అందరూ కూడా ఎంతో కష్టపడి మంచి మార్కులు తెచ్చుకున్నందుకు వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులందరూ కూడా ఇష్టపడి కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమ%శీ%లో నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## మద్దూరు మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

**- ఎస్.డి.ఎఫ్. రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన - గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశం**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (మద్దూరు) :** నారాయణపేట జిల్లా కలెక్టర్ మంగళవారం జిల్లాలోని మద్దూరు మండలంలో విస్తృతంగా పర్యటించి ఆమండలంలో ఎస్.డీ.ఎఫ్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ తో కొనసాగుతున్న బీటి రోడ్డు నిర్మాణ పనులు, బ్రిడ్జి నిర్మాణ పనులు, బీటీ రెన్యువల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ముందుగా నారాయణపేట మండలం బండ గొండ నుంచి మద్దూరు మండలం చెటన్వార్ బీటీ రోడ్డు, అలాగే బండ గొండ నుంచి మద్దూరు మండలం మోమినాపూర్ బీటీ రోడ్డు పనులతో పాటు హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో పనులు చేయించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు సూచించారు. ఆ తర్వాత మోమినాపూర్ నుంచి గని మోనిబండ, అభంగాపూర్ నారాయణ పేట మండలం లింక్ బీటీ రోడ్డు పనులు, అప్పిరెడ్డిపల్లి మద్దూరు నుంచి రెనివట్ల రాళ్ల బావి బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి గడువులోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. చివరగా రెనివట్ల నుంచి మోమినాపూర్ వరకు పూర్తయిన బీటీ రోడ్డు ను కలెక్టర్ పరిశీలించారు. ఆయా రోడ్డు నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ ఈ. ఈ. హిర్యా నాయక్, ఏ.ఈ విలోక్ ను కలెక్టర్ ఆదేశించా రు. కొత్త బీటీ రోడ్ల పనులతో పాటు రెన్యువల్ బీటీ రోడ్ల పనులు కూడా ప్రారంభించి వెంటనే పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు.

***-భూనేడు కళాశాల నిర్మాణ పనుల పరిశీలన***

కొత్తపల్లి మండలం భూనేడు జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణ లో రూ. 6 కోట్ల వ్యయంతో నిర్మించే ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. నిర్మాణ పనులు ఇంకా పిల్లర్ల స్థాయిలోనే ఉన్నాయని, పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో పనులు జరుగుతున్నాయని, పాఠశాల పునః ప్రారంభం అయితే మళ్ళీ పనులకు ఆటంకం కలిగే అవకాశం ఉంటుందని, పనులను తొందరగా పూర్తి చేయించాలని అధికారులకు ఆమె సూచించారు.

## ఎంపీ డీకే అరుణను కలసిన అఖిల పక్షం నాయకులు

**- నేషనల్ హైవే అధికారులతో మాట్లాడిన ఎంపీ**



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** బాదేపల్లి పట్టణంలో నిర్మిస్తున్న జాతీయ రహదారి లో బాగంగా అంబేద్కర్ చౌరస్తా నుంచి పాతబజార్ కు భారీ వాహనాల రాకపోకలు జరిపించాలని కోరుతూ మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ కు స్థానిక అఖిల పక్షం నాయకులు వినతి పత్రం అందజేశారు. సోమవారం జిల్లా కేంద్రం లోని ఎంపీ నివాసంలో స్థానిక నాయకులతో మాట్లాడిన ఆమె జాతీయ రహదారి విస్తరణ అధికారులతో ఫోన్ లో మాట్లాడి ప్రస్తుతం ఉన్న రోడ్డు మాదిరిగానే ప్రజలకు ఇబ్బందులు కలుగ కుండా రోడ్డు వేయాలని సూచించింది. ఈ సందర్భంగా పలువురు నాయకుల స్థానిక సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు సమస్య పై అడిగిన వెంటనే సానుకూలంగా స్పందించిన ఎంపీ డీకే అరుణ కు నాయకులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్లు ఉమాశంకర్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, నందకిశోర్ గౌడ్, రఘురాం గౌడ్ లతో పాటు బదేపల్లి రంజిత్ బాబు , హుస్నాబాద్ రాంరెడ్డి, సాహితీ రెడ్డి, బలవర్ధన్ గౌడ్, అమరేందర్ గౌడ్, ముచ్చర్ల కృష్ణయ్య, సీతారాం, నాగరాజు, శివ, వీడియో శ్రీను, ఇబ్రహీం, హఫీజ్, నరేష్, భరత్, శ్రీనివాస్ రెడ్డి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లపై గొడ్డలి పోటు

**- పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు**



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో మంగళవారం హరితహారం చెట్లను బోయ మద్దిలేటి తన పొలానికి అడ్డుగా వస్తున్నాయని జెసిబి తో తొలగించారు. రాష్ట్ర ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేసి హరితహారం కార్యక్రమంలో మొక్కలను నాటుతుంటే కొంతమంది అక్రమార్కులు వాటిని నరికేసి ప్రభుత్వం లక్ష్యానికి నీరుగారుస్తున్నారు. బిజ్వారం నుంచి అమరవాయి కి వెళ్లే రోడ్డు ఇరువైపులా మొక్కలను నాటి వాటి సంరక్షణ కోసం ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తోంది. అయితే పెద్ద వృక్షాలుగా అవతరించే సమయంలో వాటిని నరికి వేయడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామంలో హరితహారం చెట్లను నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకొని జరిమానా విధించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా :
పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
ఏదుల, కొత్తకోట రూరల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు
సంప్రదించాల్సిన నెంబరు
9948271112